స్వేచ్ఛకి
జీవితాన్ని పణంగా
పెట్టేంత
విలువ ఉందా?

డా. ఎ.
సుబ్బారావ్
కథ

# సంకెళ్ళు

విసుగుగా భోజనం పళ్ళెం త్రోసేసి నిలబడ్డాడు కరుణాకర్. 14 అడుగుల ఎత్తున ఉన్న చిన్న కిటికీలోంచి పిండారబోసిన వెన్నెల స్పష్టంగా కనిపిస్తోంది. పౌర్ణమికాబోలు, ఎంత అందంగా ఉందో వెన్నెల! మరొక వెన్నెల రాత్రిని తను చూడడు. నిర్ధారణగా ఉరిశిక్ష ఖాయమని తెలిసిన దగ్గరనుంచీ అంతవరకూ లేని భయం ఒక్కసారి ఆవహించింది. తనకి చావాలని లేదు. ఈ నాలుగు గోడల మధ్యనుంచి బయటపడితే, స్వేచ్ఛగా పావురంలా ఆకాశంలో ఎగిరి ఆశ దగ్గర వాలడూ! అదే, ఈ స్వేచ్ఛ కాంక్షే తనని ఇంతదూరం తీసుకువచ్చింది. ఆశ! ఈ జైలుకి తనని మార్చేక ఆశ జాడేలేదు. అవును, చచ్చేవాడి గురించి ఎవరు పట్టించుకుంటారు? అందులో తను హంతకుడు! నీడ పడితేనే ప్రమాదం అన్నట్లు తనకి దూరంగా ఉంటారు. తను వాళ్ళని చంపేస్తాననో లేక హంతకునితో సంపర్కం పెట్టుకుంటే సమాజంలో పరువు పోతుందనో అందరికీ భయమే. ఏది ఏమైనా తనకి 'ఆశ' తప్ప ఇంకెవరూ లేరు. ఒక్కసారి వెన్నెల ఆరింది. ఏమయిందా? అని ఉలిక్కిపడి మీదకి చూసేడు కరుణాకర్. పెద్ద మేఘం వచ్చి చందమామకి ముసుగేసింది. తిరిగి కాస్సేపటిలో కాంతి వస్తుంది, కాని తన జీవితం ఇంకొక ఎనిమిది గంటలలో ముగియబోతోంది. తరువాత తనకి కావలసినంత స్వేచ్ఛ! చచ్చేక స్వేచ్ఛకాక ఇంకేమిటి? అని నిట్టూరుస్తుంటే—

"ఏరా నిద్ర రావడం లేదేవి? ఈ వేళ్టితో నీ పనిసరి, బెడద తీరుతుంది మాకు



నీకు ఇహ కాపలా అక్కరలేదు'' అని వికృతంగా నవ్వేడు సెంట్రీ.

అవును నిజమే, కఃవేట్టితో బెల్ట్, బూటు దెబ్బల బెడదతీరుతుంది. హత్యచేసి పట్టుబడ్డ ఖైదీలంటే అందరికీ నిరసనే, అందులో సెంట్రీని చంపితే ఇహ అడుగనక్కరలేదు. దెబ్బలు తిని తిని ఒళ్ళంతా కాయలు కాసింది అని ఒంటి మీదున్న

కాయలని నిమురుకున్నాడు. ఒక్కసారి లోపలినుంచి రక్తం ఉబికింది కరుణాకర్‌కి.

"తూ, దొంగనాయాలా బయట ఒంటరిగా దొరికితే నీ పని పట్టేవాడినే. సంకెళ్ళు ఉండగా బూటుకాలితో తన్నే పిరికి వెధవా వెళ్ళెళ్ళు" అని కసిగా అరిచి ఉమ్మేడు కరుణాకర్.

మీదపడ్డ తుంపరలని అసహ్యంగా తుడుచుకుంటూ, దొంగ ల... కా—, లోపలికి వచ్చి నీ యవ్వ విరగతన్నేవాడినే కాని నీకు దెబ్బలు ఏవైనా తగిలితే రేపు నిన్ను ఉరితీయరు. చచ్చే నీతో నాకేమిటి?" అని కదిలి ముందుకు నడిచేడు సెంట్రీ.

తనని ఎవ్వరూ ఏమీ చేయలేరు ఇప్పుడు ప్రెసిడెంట్ కలగజేసుకుంటే తప్ప తన చావుని ఎవ్వరూ ఆపలేరు సన్నగా నవ్వుకుంటూ చల్లని రాతినేల మీద చతికిలపడి ఆలోచనలో పడ్డాడు కరుణాకర్.

అవి తన హైస్కూల్ రోజులు. "విశాఖ ఉక్కు మన జన్మహక్కు. అది వస్తే అందరికీ ఉద్యోగాలొస్తాయి. న్యాయసమ్మతమైన కోర్కెలని ప్రభుత్వం తీర్చడంలేదు. స్వతంత్రం ఉంది కనుక తిరగబడండి" అని నాయకులందరూ అంటే నిజమే కాబోలనుకుని ప్రభుత్వ వాహనాలని తగులబెట్టి ఆలస్యంగా ఇంటికి వచ్చిన తనని తండ్రి గదమాయిస్తే, తను నిర్భయంగా ఎదిరించేడు. స్వతంత్రం అంటే బస్సులని తగలెట్టడమేనా?" అని చేతులు నొప్పి పుట్టేవరకూ కర్రపట్టుకుని గొడ్డుమ బాదినట్లు తండ్రి బాదేడు. పోలీసులని తప్పించుకు తిరిగే ప్రయాసలో ఒక సంవత్సరం చదువు వెనకపడి... ఇంకెక్కడికీ ... తిన్నగా ఇంటికి ప... అని తండ్రి ఆంక్షపెట్టి... వ్యవహారాలంటూ ఊర్లు తిరి... నొప్పులనో ఇంకేదో రోగంతో తల్లి ... కాలం మంచంమీదే గడిపేది. తనని ఒ... కంట కనిపెట్టడానికి రోజాని నియమించేడు తండ్రి. ఊరికి దూరంగా ఉన్న పెద్దమేడలో బిక్కుబిక్కుమంటూ ఉండేవారు. రోజా, అబ్బ! ఎంత భయంకరంగా ఉండేదో! ఆమె దగ్గరికి వస్తుంటేనే వణుకు పుట్టేది. అందరు పిల్లలూ ఆడుకుంటుంటే తనకీ వాళ్ళతో కలవాలనిపించేది. స్కూలులో అందరూ తననను "వంటింటి కుందేలు" అని గేలిచేసేవారు. రోజులు గడుస్తుంటే స్వేచ్ఛగా బయటకు తిరిగి ఆడుకోవాలన్న కాంక్ష తీవ్రమైంది. తండ్రి లేనపుడు మేడ మీద కిటికీలోంచి గెంతి బయటికి వెళ్ళి ఎవరికంటా పడకుండా ఒక్కసారి మాత్రమే తిరిగివచ్చేడు. అప్పుడు తనకి 15 ఏళ్ళు. ఇంకా లాగులు వేసుకువేవాడు. ఆరోజు తన రెండవ ప్రయత్నం తనకి బాగా జ్ఞాపకం. సాయంకాలం 5 గంటలయింది. కిటికీమీద నిలబడి క్రిందకి దూకబోతుంటే గదిలోనికి వచ్చింది రోజా. పొట్టిలాగు వేసుకుని ఎత్తున నిలబడి ఉన్న తనని చూసి గుడ్లురిమింది. భయంతో తను గెంతి ఆమె మీద పడ్డప్పుడు ఆమె గట్టిగా వాటేసుకుంది. 170 పౌన్ల రోజా శరీరం నలిపేస్తుంటే తను గింజుకున్నా విడిపించుకోలేకపోయేడు. అదే తన మొదటి అనుభవం స్త్రీతో. అది

జరిగేక ఎవరికీ తెలియకుండా తనని బయట కి వెళ్ళి ఆడుకోనిచ్చేది, పరిహారంగా ఆమె చెప్పినట్లు చేయకతప్పేది కాదు. స్వేచ్ఛగా తిరగడానికి ఇంకేమార్గం లేక ఆమెకి దాసోహం అంటూ అలా ఒక సంవత్సరం గడిచింది.

''కరుణాకర్, నిద్రపోతున్నావా?'' అని పలకరించేడు ప్రక్క గదిలోంచి రత్నాకర్.

''ఈరోజు నిద్ర ఎలా పడుతుంది?'' అని నిట్టూర్చేడు కరుణాకర్.

''నీకు రేపటితో ఈ బాధ ఉండదు. నేను ఇంకా 14 ఏళ్ళు ఇలా కుళ్ళుతూ మగ్గాల్సిందే ఇక్కడ'' అన్నాడు రత్నాకర్.

''నిజమే రేపటితో నా స్వేచ్ఛ కాంక్ష చనిపోతుంది'' అని గొణుక్కున్నాడు కరుణాకర్.

* * *

లాయరు పంతులు ఇంట్లో పేకాట ముమ్మరంగా సాగుతోంది. ప్రతీ ఏటా కార్తీకమాసంలో స్నేహితులందరూ కలిసి 'పార్టీలు' డిన్నర్ చేసుకోకపోతే ఊరుకోరు పంతులు. యథాప్రకారం పంతులు ఇంట్లో సమావేశమయ్యేరు. చెయ్యి డౌన్‌లో ఉండడంతో విసురుగా ముక్కల్ని కిందపడేసి, పంతులు, 'ఏంటోయ్, సుందూ, కాసిన్ని పకోడీలు వేసి ఇవ్వగలవా?' అనరిచేడు.

''ఇల్లు కాలి ఒకడేడిస్తే ఇంకేదో కాలి మరొకడు ఏడ్చేచుట్టలా ఉంది మీ వ్యవహారం. నేను అసలే పనితో ఛస్తుంటే ఇప్పుడు పకోడీలు ఒకటా?'' అని మండిపడింది సుందరి. ఒక్క నిమిషం తరువాత

''ఒదినా, నలుగురు మగాళ్ళు ఒకచోట చేరగానే మాటా మంతీ ఏమీ ఉండదు. పేక ముందర వేసుకుని దానిలో మునిగిపోతారు'' అని నరహరి భార్యతో అంటూ పకోడీలకి పిండి కలప నారంభించింది సుందరి.

''అవునవును'' అని వత్తాసుపలికింది రాధ.



"ఈ మధ్యని మీ మరిది ఇంగ్లండ్ నుంచి వచ్చినపుడు మంచి చీరలు తెచ్చేడుట చూపించు" అంది మీనాక్షి సుందరితో.

మెల్లిగా కబుర్లు చెప్పుకుంటూ మూడు వాయిల పకోడీలని వేయించి, గిన్నెని దింపింది సుందరి.

వేడివేడిగా ఉన్న పకోడీలని, పొగలు కక్కుతున్న టీని చూడగానే పేకాట ఆపి కబుర్లలోనికి దిగేరు అందరూ.

"రఘునాథ్, మీ ఆవిడ ఇలాంటి వాటికి రాదేం?" అడిగేడు నరహరి.

"బయలుదేరుదామనుకుంటుంటే ఎవరో బంధువు వస్తే ఆగిపోయింది" అని సమాధానం చెప్పేడు రఘునాథ్. అందరికీ తెలుసు రఘునాథ్ భార్య మంజుల ధోరణి. ఎవరూ దాని గురించి రెట్టించకపోవడంతో ఊపిరి పీల్చుకుని రఘునాథ్, నాకు తెలిసిన ఒక స్నేహితుడు పరాయి దేశంలో పనిచేస్తూ పుష్కలంగా డబ్బు ఆర్జిస్తున్నాడు. ఈ మధ్యన అతని దగ్గరనుంచి వచ్చిన ఉత్తరం చదువుతాను, మీ రియాక్షన్ కావాలి" అని ఉత్తరం తీసి చదువనారంభించేడు.

ప్రియమైన రఘునాథ్ కి,

ఈ దేశం వచ్చి దాదాపు 9 నెలలయింది ముఖ్యంగా లైబ్రరీలో పని అయినా, జర్నలిజంలో ఉన్న డిగ్రీ కారణంగా జర్నలిజంలో పాఠాలు చెబుతున్నాను. రోజులు బాగానే సాగుతుండగా 3 నెలల క్రితం నేను ఇక్కడ ఉన్న పేపరుకి రాసిన ఉత్తరం అన్నింటినీ తల్లక్రిందులు చేసింది. ఈ దేశంలో ఉన్న ఒక చిన్న లోపాన్ని చూపిస్తూ నేను సంపాదకునికి రాసిన లేఖ అది. ఈ దేశంలో ఏదీ బాగులేదని కాని, ప్రభుత్వ ధోరణి తప్పని కాని పేపరులో ఎప్పుడూ నేను చూడలేదు. అంతా ముసుగులో గుద్దులాటే కాని బయటకి ఎవ్వరూ వ్యక్తపరచరు. జరుగుతున్న భాగోతాన్ని చూస్తూ ఊరుకోలేక ఆ లేఖ వ్రాసేను. అది జరిగిన వారం రోజులకి ప్రభుత్వ అధికారి వచ్చి నన్ను తీవ్రంగా హెచ్చరించి వెళ్ళేడు. ఇప్పుడు నాకు వచ్చే ఉత్తరాలు సెన్సార్ అయి వస్తున్నాయి. ఇక్కడనుంచి నేరాసే ఉత్తరాలుకూడా విప్పి చదువుతున్నారని నాకు అనుమానం. వాళ్ళకి తెలియకుండా ఉండాలని మరో ఊరు వెళ్ళి (క్రింద సంతకం పెట్టకుండా) పోస్ట్‌లో వేస్తున్నాను. ఈ దేశంలో తినడానికి తిండి, ఉండడానికి వసతి, కావలసిన వైద్య సదుపాయం ఉంది. దేనికీ కొదువలేదు. ఇవన్నీ ఉన్నా, నేను గత 3 నెలలు, చాలా అశాంతిలో రోజులు గడిపేను. డబ్బుకోసం కటువు నిజాలని చూసినా, చూడకుండా ఉన్నట్లు నటించలేకుండా ఉన్నాను. వినిపించని ఈ సంకెళ్ళు నన్ను వేధిస్తున్నాయి. తిరిగి వచ్చేద్దామని ఉంది నీ ఉద్దేశ్యం రాయి. రాసేటప్పుడు జాగ్రత్త. ఉత్తరాన్ని మడిచి జేబులో పెట్టుకుని అందరివేపు చూసేడు రఘునాథ్ వెంటనే ఎవ్వరూ సమాధానం ఇవ్వలేదు.

"అతని ఆర్థిక పరిస్థితి ఇక్కడ ఎలాంటిది? ఇక్కడ తినడానికి తిండి ఉండడానికి ఇల్లు వగైరా లేకపోతే, డబ్బులు చేసుకోవడం మంచిది. అన్ని సుఖాలు అనుభవిస్తూ అక్కడ ఉండకుండా, 'వంకాయ కూర, తోట కూర పులుసు' అంటూ అర్థంలేని

ఆదర్శాలు వల్లిస్తే ఎలా? పరిస్థితులతో రాజీపడి, కళ్ళు మూసుకుని, కాస్సేపు ఏమీ జరగనట్లు అక్కడే ఉండమను. తిరిగి వచ్చేయమని రాయకు'' అన్నాడు నరహరి.

''డబ్బూ, తిండీ, గుడ్డా ఇవేనా జీవితాని కి కావలసినది ఇంకేమీ అక్కరలేదా?'' అనడిగేడు రఘునాథ్.

''అంతకన్నా ఏమిటి ముఖ్యం, తతిమ్మా వి అన్నీ బాష్''అన్నాడు సోమేశ్వరరావు.

''మాటవరసకి ఒక ఉదాహరణ తీసుకోండి, కేవలం ఉదాహరణలకే ఒక వ్యక్తి పరాయి దేశంలో పెళ్ళాం బిడ్డలతో నివసిస్తున్నాడు. ఆ దేశంలో ఉన్న ఒక ధనవంతుడు ఇతని భార్యని చూసి ఆకర్షితుడయి, ఆమెను ఒకరోజు తీసుకెళ్ళి మర్నాడు పంపి కావలసినంత డబ్బు ఇస్తానంటాడు. అతనికింద పనిచేసే ఇతను ఒప్పుకోకపోతే దేశం వదిలి వెళ్ళిపోవాలంటే ఒప్పుకోవడం మంచిదంటారా? లేక తిరస్కరించాలా?'' అనడిగేడు రఘునాథ్.

నరహరి జేవురించిన మొహంతో, ''అదీ ఇదీ ఒకటే ఎలా అవుతుంది? అయినా నీ ఉదాహరణ పరమ ఛండాలంగా ఉంది'' అన్నాడు కోపంగా.

''ఐయామ్ సారీ. నిజమే బాగులేదు. కాని నువ్వు కాస్సేపు ఏమీ జరగనట్లు ఊరుకుంటే ఎలా? అన్నది విని అది చెప్పేను. మనకి పవిత్రమనుకుంటున్న దానిని అగిర పరిచినా, మలిన పరిచినా మనం విలవిల లాడతాం. కాని నీ ఆలోచనలతో ఎవరైనా చెలగాటమాడితే నీకేమీ అనిపించదా? స్వేచ్ఛ, స్వతంత్రం విలువ మనుష్యులని, పరిస్థితులనిబట్టి మారతాయి, అవునా? అందుకే అతనిని తిరిగి వచ్చేయమని జాబు రాసేను'' అన్నాడు రఘునాథ్.

''నువ్వు చేసినది పొరపాటేమో, తిరిగి ఆలోచించు'' అన్నాడు సోమేశ్వరరావు.

పరధ్యానంగా పేక ముక్కలని అందుకున్నారు అందరూ.

రఘునాథ్ 50వ జన్మ దిన సందర్భంగా



## కబుర్లు

రాజ్యలక్ష్మి అంది సూర్యకాంతంతో

''మాసావా పిన్నీ ఆ సత్యవతిగారమ్మాయి ఎలా లేచిపోయిందో''

''హయ్యో హయ్యో ఎవడితో? ఎప్పుడు? ఇప్పటివరకూ ఇక్కడే వుందిగా?

''ఆదే పిన్నీ మనం కబుర్లు చెప్పుకుంటుంటే మధ్యలో లేచిపోలా?''

—ఎస్. తిరుపతి (మామిడిపల్లి)

ఏర్పాటుచేసిన పార్టీ కోలాహలంగా ఉంది. పుట్టిన రోజు పండగగా చేసుకోవడం తనకి ఇష్టం లేకపోయినా, వద్దంటే మంజులతో అది మరొక ఘర్షణకి నాంది అవుతుందని, 'పార్టీ' అంటే తను తీవ్రంగా అభ్యంతరపెట్టలేదు. ఏదైనా అవకాశం దొరికితే చాలు పోట్లాటకి దిగుతుంది మంజుల, చివరి మాట తనదే అన్నట్లు తన ఆధిక్యతని వ్యక్తపరుస్తుంది. నిజమే, తను ఇల్లరికపు అల్లుడాయె!

వ్యామోహానికి ప్రేమకి తేడా తెలియలేదు ఆనాడు. ఏపిల్ జ్యూస్ తాగి ఎర్రబడి ముట్టుకుంటే కందిపోయేలా ఉండే మంజుల అంటే పడి చచ్చే వాడు తను. తండ్రి దగ్గర తనకి మాలిమి. ఎక్కువని, తనని పెళ్ళి చేసుకునే వ్యక్తి ఇల్లరికం రావాల్సి ఉంటుందంటే మొదట 'అసంభవం' అన్న తనే చివరికి అందరినీ వదిలి ఇల్లరికం వచ్చి 24 ఏళ్ళయింది. గాడిద పిల్లకి ఉన్న అందం క్రమేణా తగ్గుతుంది అన్నట్లుగా, ఇల్లరికం వచ్చేక తెలిసేయి మంజుల భావాలు. డబ్బు లేని వాళ్ళంటే చులకన, నిరసన. చేతకానివాళ్ళని చూస్తే కోపం. ఊహించని మంజుల భావాలు చూసేక, అందర్నీ కాదని ఆమె గురించి ఇల్లరికం వచ్చినందుకు, వ్యక్తిగా తను దిగజారిపోయేనని తనమీద తనకే అసహ్యం వేసేది మొదట్లో. ఏమీ పాలుపోక తెగ చిరాకుగా ఉండేది. తనలో దాగివున్న తిరుగుబాటు ధోరణే లేకపోతే తను ఆత్మహత్య చేసుకునేవాడు! పర్యవసానంగా మంజుల అసహ్యించుకునే బీదల కేసులని వాదించేవాడు. ఆ రోజుల్లో ఎవ్వరూ వద్దనుకున్న కొన్ని మొండి కేసులని ఒప్పుకుని గెలవడంతో, "రఘునాథ్ క్రిందపడ్డ వాడిపక్షం రా" అనిపించుకున్నాడు. మనసులోని అలజడిలా వృత్తి మీదకి మళ్ళడంతో వేదన కొంత చల్లారింది.

సమాజంలో తన పేరు గుర్తింపుకు వచ్చినా మంజుల దృష్టిలో తను ఎత్తుకు ఎదగలేని అసమర్థుడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవి వస్తే చేపట్టలేదని మంజులకి తన మీద కోపం. దీనికి తోడు, తనకి పిల్లలు పుట్టకపోవడంతో, తప్పు ఏమీ లేకపోయినా, దానికీ తననే నిందించేది. కాలం అన్నింటికీ పరిష్కారం అన్నట్లుగా మెల్లిగా ఎవరిగాడిలో వాళ్ళు తిరగడానికి అలవాటు పడ్డారు. కోర్టునుంచి ఇంటికి తిరిగివచ్చి వీలున్నంతవరకు మంజులకి ఎదురుపడకుండా తన గదిలోనికి వెళ్ళి కేసు ఫైళ్ళతో కుస్తీ పట్టేవాడు. బయటికి పారిపోగలడు కానీ మానసికంగా దిగజారిన తను ఆ స్వేచ్ఛ పొందే అర్హతని కోల్పోయేనని తనకి తనే శిక్ష విధించుకున్నట్లుగా ఆ నాలుగు గోడలమధ్య రోజులు వెళ్ళదీయసాగేడు. పుట్టిన రోజు పండగనో ఇంకేదో అతి ముఖ్యమయిన వేడుకనో ఇంట్లో ఆర్భాటం అయితే సమాజంలో పరువుకోసం, ముక్తసరిగా అతిథులతో గత్యంతరంలేక కలిసేవాడు.

"ఈ వేళ ఆలోచనలేనా? ఏమిటా పరాకు?" అని తోటి లాయరు కామేశం పలకరించేడు.

"అబ్బే! అదేం కాదు, కరుణాకర్‌ని ఉరితీసి ఈవేళ్టికి నెల్లాళ్ళయింది" అన్నాడు రఘునాథ్.

"అదిగో జడ్జి రవి వచ్చేరు, పలకరించి వస్తాను" అని హుటాహుటీగా కదిలివెళ్ళేడు కామేశం.

"మీ 50వ పుట్టినరోజు సందర్భంగా ఈ పార్టీ ఎరేంజ్ చేసేను. ముఖ్యమైన అతిథులని పలకరించాలని తెలియదా?" అంటూ జబ్బపుచ్చుకుని జడ్జ్ రవి దగ్గరికి లాక్కెళ్ళబోయింది మంజుల.

"మంజులా, నిన్ను నువ్వు మభ్యపెట్టుకోకు. పార్టీకి అందరినీ పిలిచి, ఈ సందర్భాన్ని ఆధారంగా తీసుకుని నీ అతిశయాన్ని ప్రదర్శిస్తున్నావు. నా పేర్న పార్టీ అయినా అది నీకోసమే, ఇతరుల ఇష్టాఅయిష్టాలతో నీకు ఎప్పుడూ సంబంధంలేదు" అని చెబుదామనిపించినా, తెలియకపోతే కదా చెప్పడం అని ఆ ప్రయత్నం విరమించుకుని బరువుగా ఆమెతో కదిలి వెళ్ళేడు రఘునాథ్.

కామేశం, పంతులు తప్ప మిగతా ప్రజ పార్టీ ముగిసేక వెళ్ళేరు. బ్రహ్మచారి కామేశంకి రఘునాథ్ దగ్గర చనువెక్కువ.

"మాస్టారూ, మీరు ఈ మధ్యన ఉన్నట్టుండి ట్రాన్స్‌లోనికి వెళ్ళిపోతున్నారు, ఏమిటి కథ?" అనడిగేడు రఘునాథ్ ని ఉద్దేశించి.

"కామేశం చెప్పింది అక్షరాలా నిజం" అని వంతపాడేడు పంతులు.


"అదిగో, ఆ వరుణాకర్‌ని ఉరి తీసేక అస్సలు మాటలాడడమేలేదు" అని నిష్ఠూరమాడింది మంజుల.

"నువ్వు చెప్పు కామేశం, జీవితంలో అన్నిటికన్నా ముఖ్యమైనది ఏమిటి?" అనడిగేడు రఘునాథ్.

"అదేమిటి అలా అడిగేరు, ఆహారం" అని సమాధానం చెప్పేడు కామేశం.

"అది కాదు, నా ప్రశ్న మనిషికి స్వేచ్ఛ అవసరమా? దానికోసం ఆరాటపడడంలో అర్థం ఉందా?" అని రెట్టించేడు రఘునాథ్.

"గేదెకి కాళ్ళు ఎంత పొడవు ఉండాలి



అన్నట్లు ఏమిటా ప్రశ్న మాస్టారూ? డెమోక్రాటిక్ దేశాలలో అందరికీ స్వేచ్ఛ ఉంది. అయినా సామాన్య మానవునికి కావలసినంత తిండీ, బట్టా, సెక్స్ లభ్యమ యితే ఫ్రీడమ్ వున్నట్లేగా? ఆ కరుణాకర్‌ని ఉదాహరణగా తీసుకోకండి మీకు ఫ్రీడమ్ లేదా? మీరు ఏది కావాలంటే అది చేయలేరా?'' అని తిరుగు ప్రశ్న వేసేదు. రఘునాథ్ దగ్గరనుంచి సమాధానం రాకపోవ డంచూసి—

''మరి మేం వెళ్తాం, అనవసరంగా ఆలోచించి బుర్ర వేడెక్కించుకోకండీ'' అని చేయి పుచ్చుకున్నాడు కామేశం పంతు లు.

మంజుల తలనున్న సన్నజాజుల దండ్జిని తీసి ఆవలించింది. రఘునాథ్ సోఫాలోంచి లేచి మెల్లిగా తన గదిలోనికి వెళ్ళి డ్రాయరు లోంచి కరుణాకర్ రాసిన ఆఖరి ఉత్తరం మరోసారి చదువనారంభించేడు.

రఘునాథ్ గారికి,

ఇది నా ఆఖరి ఉత్తరం, డబ్బు ఇచ్చుకోలే నని తెలిసినా, నా తరఫున వాదించి నాకు ఉరి శిక్ష తప్పించాలని, చేసిన మీ ప్రయత్నం కి నా జోహార్లు. కృతజ్ఞతలు చెప్పుకోవడం కంటే నేనేమీ చేయలేను. డబ్బున్న కుటుం బంలోంచి వచ్చిన నేను, తండ్రి చనిపోగానే ఒక్కసారి బీదనయేను. దొంగతనం చేస్తూ మొదటిసారి పట్టుబడ్డపుడు 6 నెలలు జైలు శిక్షని ఎలాగోలాగ భరించి జైలునుంచి బయటపడ్డాను. మళ్ళీ ఏదారీ లేక దొంగతన ం తిరిగి ప్రారంభించి, పోలీసులకి దొరికినపు డు రెండుసంవత్సరాలు జైలు శిక్షపడింది. చిన్నప్పటినుంచీ స్వేచ్ఛగా తిరగడానికి నానా యాతనలూ పడ్డాను. 6 నెలలు జైలులో గడిపిన తరువాత ఇహ భరించలేక ఒక చిన్న అవకాశం దొరకగా, అడ్డువచ్చిన సెంట్రీని గాయపరిచి పారిపోయేను. తరువాత ఆ సెంట్రీ చనిపోవడంతో నా గురించి పోలీసు లు తీవ్రంగా గాలించసాగేరు. ఆ పరిస్థితుల లో ఆశ నాకు ఆశ్రయమిచ్చి ఆదుకుంది. రెండు నెలల తరువాత అకస్మాత్తుగా ఆమె తండ్రి, వచ్చి నన్ను చూసి పోలీసులకి అప్పగించేడు. సెంట్రీని చంపినందుకు నాకు ఉరిశిక్ష పడింది. జీవితాన్ని పణంగా పెట్టేంత విలువ స్వేచ్ఛకి ఉందా? అని మీరడగవచ్చు. అది అంతే మాస్టారూ స్వేచ్ఛలేని జీవితం ఏం జీవితం?

ఉత్తరాన్ని మడిచి డ్రాయరులోపెట్టి యాంత్రికంగా బట్టలు మార్చుకుని కరుణా కర్ ప్రక్కమీదకి ఒరిగి ఆలోచనలో పడ్డాడు . తలుపు తీసుకుని లోపలికి వచ్చింది. మంజుల బెడ్‌రూమ్ లైటు వెలుతురులో కూడా మంజుల మెరుస్తోంది. పల్చటి నైట్‌డ్రెస్‌లో తెల్లని ఆమె శరీరం స్పష్టంగా కానవస్తోంది. దగ్గరగా వస్తున్న మంజులతోపా టు ఆమె శరీరం మీద వేసుకున్న అత్తరు వాసన ఒక్కసారి రఘునాథ్ నాసికాపుట రంధ్రాలని తాకింది మెల్లిగా ప్రక్కమీదకి ఒరిగి, తన ముందరి భాగంతో రఘునాథ్‌ని తోసి, ''అపుడే నిద్రా? పార్టీ బాగా జరిగింది కదూ?'' అనడిగింది. కేవలం శారీరకంగా ఏ స్త్రీ పురుషుడిని జీవితాంతం కట్టే ఉంచలేదు అన్న కొటేషన్ జ్ఞాపకానికి వచ్చింది రఘునాథ్‌కి. మంజులలో శరీరపు

పొంకం ఏమీ తగ్గలేదు. అయినప్పటికీ ఆమె స్పర్శ తనలో ఏమీ ఉత్తేజాన్ని కలిగించడంలేదు. 24 ఏళ్ళయి కలిగి ఉన్నా మంజులా తనూ ఒక ధోరణిలో ఎప్పుడూ లేరు. ఆనాడు వేసుకున్న పూల మాలలు సంకెళ్ళలా ఈనాడు అనిపిస్తున్నాయి. ఈ సంకెళ్ళని తను తెంచుకోలేదు, తనకి స్వేచ్ఛ రాదు అనుకుంటుంటే ఏమిటా బెట్టు?'' అని చేతులని రఘునాథ్ చుట్టూ వేసి బలంగా హత్తుకుంది. చటుక్కున ఉరితాడులా నిర్జీవంగా వేలాడుతున్న కరుణాకర్ జ్ఞాపకానికి వచ్చేదు రఘునాథ్ కి!

*

